# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 20 ఆగస్టు 2025 పేజీలు : 10






## భారీ వర్షాలతో తెగిన రోడ్డుకు యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపడతాం,,

భారీ వర్షాలు వరదల కారణంగా కోతకు గురి అయిన నీటి కాలువ యుద్ధ ప్రాతి పతికిన తాత్కాలి మరమ్మత్తులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి చౌరస్తా నుండి వెల్దుర్తికి వెళ్లే దారిలో వర్షాల వల్ల రోడ్డు డ్యామేజ్ అయిన దానిని ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించిన కలెక్టర్, అనంతరం గుండ్లపల్లి పొలాల్లోకి నీటి కాల్వ తెగిపోయిన దాన్ని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్ చారి,ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ..

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



జిల్లా కలెక్టర్, సిద్దిపేట వారి ప్రత్యేక ఆదేశాలనుసారం జగదేవపూర్ మండలంలోని ఎరువుల దుకాణాలను రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జగదేవపూర్ తహసిల్దార్ శ్రీమతి నిర్మల మరియు మండల వ్యవసాయ అధికారి వసంతరావు లు మాట్లాడుతూ జగదేవపూర్ మండలంలో నేటి వరకు 800 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని ఇంకా 55 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సన్న చిన్నకారు రైతులకు యూరియా అందేలా చర్యలు

## జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ




జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

## పాఠశాలకు వెళ్ళేదేలా?

చుట్టూ నీరు పట్టించుకునేదేవరు.. తల్లిదండ్రుల ఆవేదన

అటు వైపు చూడని అధికారులు

2






# ఆశ వర్కర్లకు జులై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలి.

సిఐటియు ఆధ్వర్యంలో కౌడిపల్లి ముందు ధర్నా

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 19



ఆశ వర్కర్లకు జులై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని, ఆగస్టు నెల పారితోషకాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలని, గతంలో 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్ల ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం పిహెస్సి సూపరింటెంట్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు కడారి మాట్లాడుతూ.....ఆశ వర్కర్లకు నేటికీ జూలై నెల పారితోషికాలు రాలేదన్నారు. పారితోషికాలు రాకపోవడంతో ఆశ వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. గతంలో అధికారులు ఆశ వర్కర్ల పారితోశికాలను ప్రతినెల 30 తేదీలోపు చెల్లించేవారు కానీ ఇప్పుడు ఆశ వర్కర్ లకు పారితోషకాలు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదని మా గ్రామం వ్యక్తం చేశారు . ఆగస్టు నెల కూడా వేతనాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు, గత ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈసమస్యల పరిష్కారం కోసం కోఠి వద్ద జరిగిన ధర్నా సందర్భంగా రాష్ట్ర అధికారులు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తామని, రిటర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వీటిని వెంటనే అమలు చేయాలన్నారు. ఆశలకు రక్షణ కల్పించాలని, డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్ తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించి, అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో శ్యామల, మంజుల, చెన్నమ్మ, అనురాధ, సౌందర్య, వినోద్ద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అవసరమైతే తప్ప బయటకు రావద్దు.

అడిషనల్ కలెక్టర్ :నాగేష్



**రేగోడు ప్రజా జ్యోతి (19 ఆగష్టు):** ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున కొండాపూర్ చెరువు అలుగు ఉదృతంగా పారి ఆ నీరంతా తిమ్మాపూర్ చెరువులో కలుస్తుందని అడిషనల్ కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. మంగళవారం కొండాపూర్, జగిర్యాల మధ్య గల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యలో కొండాపూర్, జగిర్యాలమధ్య గల రోడ్డు నుండి వరద పెద్ద మొత్తంలో ప్రవహిస్తుందన్నారు. ఆ ప్రవాహం చెరువులోకి వెళుతున్నాయన్నారు. ఎవరు కూడా చేపల వేటకు వెళ్లద్దని అన్నారు. అదేవిధంగా రెండు గ్రామాల నుంచి ఎవరు కూడా ఆ బ్రిడ్జి గుండా వెళ్ళకూడదని సూచించారు. బ్రిడ్జి వద్ద ఈ రెండు గ్రామాల పంచాయతీ సిబ్బంది, పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలందరూ గమనించి ఈ మార్గం గుండా వెళ్లొద్దని కోరారు. అలాగే రేగోడు లోని ఊరగుంట సందర్శించారు ప్రజలు లోతట్టు ప్రాంతాలలోకి వెళ్ళొద్దని పాత ఇళ్లలో నివాసం ఉండొద్దని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అరే గౌడ్ ఎమ్మార్వో దత్తారెడ్డి, ఇరిగేషన్ ఏఈ రఘుపతి, ఆర్ఐ ఫిరోజ్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకింత నిర్లక్ష్యం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్




**సంగారెడ్డి , ఆగస్టు 19 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం కె కె భవన్ లో జరిగింది ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్‌లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విడుదల చేయాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయమంటే ఏమాత్రం కూడా విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యాశాఖకు కనీసం మంత్రిని కూడా నియమించుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దానిపైన సమీక్ష చేసే నాథుడే కరువైందని, గురుకులాల సమస్యలు అస్తవ్యస్తంగా ప్రస్తుతం కనబడుతున్న గాని ఏమాత్రం కూడా అధికారుల కనులకు కనబడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసూలు చేస్తున్న ఏమాత్రం కూడా అధికారుల పర్యవేక్షణ లేకుండా ప్రభుత్వం మరియు అధికారులు కుమ్మక్కై విద్యారంగాన్ని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి అని మరియు అనుమతి లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాల పైన అధికారుల పర్యవేక్షణ ఉండాలని వారి డిమాండ్ చేశారు ప్రధానంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఫీజు దీక్ష ఒకరోజు నిర్వహిస్తున్నామని దానిని విద్యార్థిని విద్యార్థులు విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్ ,రాజేష్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, నాయకులు శంకర్, సంసన్, మధు,అరవింద్,బన్నీ,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

-అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**అందోలు, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి):** మాజీ పార్లమెంటు సభ్యులు దివంగత మాణిక్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కొనియాడారు. దివంగత మాణిక్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా డాకూర్ లోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దివంగత మాణిక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం వారి సేవలను స్మరించుకుంటూ మాణిక్ రెడ్డి సేవలు చిరస్మరణీయం అని, ఆయన గ్రామ సర్పంచ్ నుండి ఎంపీ వరకు ఎదిగిన నాయకుడు అని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో డాకుర్ గ్రామ సర్పంచ్ గా అందోల్ బ్లాక్ సమితి అధ్యక్షులుగా, మెదక్ పార్లమెంటు సభ్యునిగా, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్ గా ఎన్నో పదవులను అలంకరించిన గొప్ప నాయకుడిని, అందోల్ అభివృద్ధిలో తన కృషి ఎనలేనిది అన్నారు. నిరాడంబర జీవితాన్ని గడిపిన మాణిక్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అందోల్ అభివృద్ధికి కృషి చేయడం మన అందరి బాధ్యత అని అన్నారు. అంతకుముందు బిఆర్ఎస్ నాయకులు జోగిపేటలోని పబ్బతి హనుమాన్ చౌరస్తా వద్ద మాణిక్ రెడ్డి వర్ధంతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ డి బి నాగభూషణం, మాజీ ఎంపీపీ లు రామ గౌడ్, జి. ఆర్జునయ్య, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, డాకూర్ మాజీ సర్పంచ్ శంకరయ్య , నాగరత్నం గౌడ్, సంతోష్, దుర్గేష్, ఖాజా పాషా, యం డి గోరె, లింగం, ప్రశాంత్, కుమార స్వామి, రొయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు

ప్రదీప్ ను అభినందించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ( ప్రజాజ్యోతి) ,19 ఆగస్టు :** ఒక ఛాయాచిత్రం వేయి పదాలకు అర్థం చెబుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని కలెక్టరేట్ కార్యాల యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ ను కలెక్టర్ శాలువాతో సన్మానించి మెమొంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలను సృజనాత్మకతను పదును పెట్టి ఫోటోలు తీయడంలో దిట్ట ప్రదీప్ అని కొనియాడా రు.ఈ కార్యక్రమంలో డిపి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు జులై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలి.

**సిఐటియు ఆధ్వర్యంలో కౌడిపల్లి ముందు ధర్నా**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 19**

ఆశ వర్కర్లకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని, ఆగస్టు నెల పారితోషకాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలని, గతంలో 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్ల ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం పిఎస్సి సూపర్డెంట్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు కడారి మాట్లాడుతూ.....ఆశ వర్కర్లకు నేటికీ జూలై నెల పారితోషికాలు రాలేదన్నారు. పారితోషికాలు రాకపోవడంతో ఆశ వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. గతంలో అధికారులు ఆశ వర్కర్ల ఆశ వర్కర్ లకు పారితోషకాలు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదని మా గ్రామం వ్యక్తం చేశారు . ఆగస్టు నెల కూడా వేతనాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలన్నారు. గతంలో 15 రోజులు ఆశ వర్కర్లు చేసిన నిరవధిక సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు, గత ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు వేతనాలు



పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈసమస్యల పరిష్కారం కోసం కోఠి వద్ద జరిగిన ధర్నా సందర్భంగా రాష్ట్ర అధికారులు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తామని, రిటర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వీటిని వెంటనే అమలు చేయాలన్నారు. ఆశలకు రక్షణ కల్పించాలని, డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్ తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించి, అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో శ్యామల, మంజుల, చెన్నమ్మ, అనురాధ, సౌందర్య, వినోద్ద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకింత నిర్లక్ష్యం**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్**

**సంగారెడ్డి , ఆగస్టు 19 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం కె కె భవన్ లో జరిగింది ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విడుదల చేయాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయమంటే ఏమాత్రం కూడా విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యాశాఖకు కనీసం మంత్రిని కూడా నియమించుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దానిపైన సమీక్ష చేసే నాథుడే కరువైందని, గురుకులాల సమస్యలు అస్తవ్యస్తంగా ప్రస్తుతం కనబడుతున్న గాని ఏమాత్రం కూడా అధికారుల కనులకు కనబడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్ల పేరిట వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ఏమాత్రం కూడా అధికారుల పర్యవేక్షణ లేకుండా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ



పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి అని మరియు అనుమతి లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాల పైన అధికారుల పర్యవేక్షణ ఉండాలని వారి డిమాండ్ చేశారు ప్రధానంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఫీజు దీక్ష ఒకరోజు నిర్వహిస్తున్నామని దానిని విద్యార్థిని విద్యార్థులు విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్ ,రాజేష్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, నాయకులు శంకర్, సంసన్, మధు,అరవింద్,బన్నీ,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ సబ్ కలెక్టనర్‌ను సన్మానం

**అంగన్వాడీ టీచర్లు**

**కల్హే ర్. 19. ఆగస్టు ట ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని నూతన మొదటి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా భారతిని సన్మానించిన అంగన్వాడీ టీచర్లు ఈ సందర్భంగా నూతనంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. మర్యాదపూర్వకంగా సబ్ కలెక్టర్ నారాయణఖేడ్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు అంగన్వాడి పిల్లలను అంగన్వాడీ సెంటర్లో ఆడుతూ పాడుతూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు వీణకుమారి నిర్మల విద్యావతి పుణ్యవతి



రాధా సంగీత జ్యోతి విద్యావతి రుక్మిణి ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి సతీష్ రాము అశోక్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు వెళ్ళేదేలా..?

**చుట్టూ నీరు పట్టించుకునేదేవరు**

**తల్లిదండ్రుల ఆవేదన**

**అటు వైపు చూడని అధికారులు**



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఆగస్టు 19 :** ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని ప్రభుత్వం చెప్తుండగా ఆ పాఠశాలలో చదివే విద్యార్థుల పరిస్థితులు అధ్వానంగా మారుతున్నాయి.కొల్చారం మండలంలోని వరిగుంతం తాండ పాఠశాలల ఆవరణలో చిన్నపాటి వర్షానికె వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాల చుట్టూ నీరు చేరి నిలువ ఉండడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందే వర్షాకాలం పిల్లలకు అంటూ వ్యాధులు ప్రబలి రోగాలు వస్తే ఎవరు బాధ్యత తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపి స్తూన్నారు. ఇదే విషయంపై ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ ను ఈ పరిస్థితిపై ప్రశ్నించగా వరిగుంతం గ్రామ సెక్రెటరీకి అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. ఇప్పటికైనా అధికారుల వెంటనే స్పందించి పాఠశాల ఆవరణలో నిలిచి ఉన్న నీటిని తొలగించి విద్యార్థులకు అంటూ వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు అంటున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**?మెదక్ జిల్లా ఆరెంజ్ అలర్ట్ లో ఉంది**

**?ప్రజలు దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి.**

**?మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 19** మండల పరిధి తునికి గ్రామంలో వర్షానికి కూలిన ఇంటిని గ్రామ ఊర చెరువు అలుగును నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అధైర్యపడవద్దు ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని తెలిపారు. పురాతన ఇండ్లలో నివసించే వారిని ముందే గుర్తించడం జరిగిందని ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటూ వారికి పునరావాసం కల్పించడం జరిగింది అన్నారు.. ఊర చెరువు ను పరిశీలిస్తూ అధికారులకు పలు సూచన చేశారు. సింగూర్ నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, సింగూర్ నీటి మట్టం పెరుగుతుందని సింగూరు ప్రాజెక్టు నుండి 43 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీహరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మినీ ట్యాంక్ బండ్ పై గంగమ్మకు ప్రత్యేక పూజలు

**మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఉ-మెదక్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 19** మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులోని మినీ ట్యాంక్ బండ్ పెద్ద చెరువు అలుగు పారడంతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై గంగమ్మ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి సరే సమర్పించారు ఈ సందర్భంగా మదన్ రెడ్డి, సుహాసిని రెడ్డిలు మాట్లాడుతూ... సమృద్ధి వర్షాలతో చెరువులు కుంటలు నిండి అలుగులు పారడం సంతోషకరమన్నారు. పంటలు బాగా పండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, గౌడ జనాక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శఖయ్య, గ్రామ అధ్యక్షుడు మల్లేశం, పుండరీకం గౌడ్, డాక్టర్ పురుషోత్తం, బోయిని వీరయ్య, పాంర్ర నర్సింగరావు , తిరుమలేష్, మహిళా నాయకురాలు మట్ట నీరజ, వెంకటేశం , మక్బూల్ , నాడ్ల వెంకటేష్ గుప్తా , రాజు ,నర్సింలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండప నిర్వాహకులకు ముఖ్య సూచన

**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.ఎస్. మధుసూదన్ రెడ్డి.**
**త్యవసర వాహనమైన అంబులెన్సుకు దారి వదిలి మండపాలను నిర్మించాలి.**

**కల్హే ర్. 19. ఆగస్టుట ప్రజా జ్యోతిఊ సంగారెడ్డి జిల్లాలోని** కల్హే ర్ మండలము లోనీ ప్రతి గ్రామం లో గణేష్ మండపం నిర్వాహకులు గణేష్ విగ్రహం ఏర్పాటు చేసినట్లయితే. శ్రీ వినాయక విగ్రహ ప్రతిమ నిర్వాహకులు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ కింద ఇచ్చిన లింక్ లో అప్లై చేసుకోవాలి మరియు పోలీసు వారికి కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి, బందో బస్త్ నిర్వహించడానికి అవకాశం ఉంటుంది. . గణేష్ మండపాలకు విద్యుత్ సౌకర్యం యొక్క పూర్తి అవగాహన ఉండేటట్లు చూసుకోవడం మరియు వర్షాకాలం ఉండడం వలన విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగే ప్రమాదాలు ఉంటాయి శ్రద్ధ వహించగలరు. వాహనం లకు గాని ప్రత్యేక నిర్వాహకులు శ్రద్ధ వహించగలరు. గణేష్ మండపాలను దారి వదిలి నిర్వహించుకోవాలని. ఏ ఒక్కరికి ఎలాంటి రహదారి యొక్క బాధ లేకుండా చూసుకోవడం గణేష్ మండపాల నిర్వాహకుల యొక్క బాధ్యతని తెలపడం జరిగింది. పూర్తి సహాయ సహకారాలు అందజేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రభుత్వ పోర్టల్ లో కచ్చితంగాకావున అందరూ



మండపం నిర్వాహకులు అప్లై చేసుకోవాలనీ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ మధుసూదన్ రెడ్డి ప్రత్యేక ప్రకటన చేస్తున్నారు.

# గణేశ్ మండపాలపై నిర్వాహకులకు సూచనలు

-రామచంద్రాపురం పీఎస్ పరిధిలో
అధికారులతో నిర్వాహకుల సమావేశం
అగ్నిమాపక పరికరాలు, పరిశుభ్రత,
విద్యుత్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతల మధ్య నిర్వహించేందుకు అధికారులు పలు సూచనలు చేశారు. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని గణేశ్ మండప నిర్వాహకులతో బాలాజీ గార్డెన్ లో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జగన్నాథ్ మాట్లాడుతూ రహదారులకు అడ్డంగా కాకుండా, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, విద్యుత్ వైర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రతి మండపంలో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, పరిశుభ్రత, పారిశుధ్య చర్యలను కచ్చితంగా పాటించాలని జిహెచ్ఎంసి అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, జిహెచ్ఎంసి డి.ఇ కృష్ణవేణి, ఫైర్ ఆఫీసర్, సానిటరీ ఇన్స్పెక్టర్, రామచంద్రపురం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీకర్ బాబు, ఆర్సీ పురం స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ రామకృష్ణ, ఎస్ఐలు గోపరాజు, నారాయణ గౌడ్, ప్రియదర్శిని, కాలనీల పెద్దలు, మండప నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ

**జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య**
**సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం**




**సంగారెడ్డి , ఆగస్టు 19 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=** మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ... గతంతో పోల్చితే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఫోటోగ్రఫీ కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ ప్రతిబింబం, జీవితకాల జ్ఞాపకాల అద్దం ఫోటోగ్రఫీ అన్నారు. ఒక ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలను మనముందుంచుతుందని అన్నారు . ఒకే ఫ్రేమ్‌లో భావాలను వ్యక్తపరచగల శక్తి ఫోటోగ్రఫీ కే ఉంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలకు ఫోటో ఒక సజీవ సాక్ష్యం. కొత్త టెక్నాలజీ సహకారంతో ఈ కళ మరింత విస్తరించింది. ప్రతి చిత్రంలో ఒక ఫ్యాషన్, ఒక సృజనాత్మకత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లు నిర్వహించి, వారికి ఫొటోగ్రఫీ లో మెలకువలు నేర్పి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. ఒక ఫోటో మనసులను కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజలలో స్పందన కలిగించి సహాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, అది సమాజానికి అద్దం. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే జరిగిన ఘోర ప్రమాద సమయంలో కార్మికులకు సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు ప్రత్యక్షంగా ఒక కార్మికురాలిగా పనిచేసి వారికి అండగా నిలిచారని టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భముగా గుర్తుచేశారు . జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది. ప్రతీ సంఘటనను చరిత్రలో నిలబెట్టే మహత్తరమైన పాత్ర పోషిస్తుందని, కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను వీరు సందర్శించి, అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )చంద్రశేఖర్ ,టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్ ,టి యు డబ్లు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్ ,టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరిఫ్,జనరల్ సెక్రెటరీ సత్యం ,వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు , పాత్రికేయులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# వినాయక ప్రతిమను ప్రతిష్టించాలనుకుంటున్నారా అయితే పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి..

శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి..

ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుంది.

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలులేదు

జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు



**సంగారెడ్డి , ఆగస్టు 19 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**-వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆయా మండల కేంద్రాలలో వివిధ మతాలకు చెందిన పెద్దలతో పీస్ కమిటీలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు తెలియజేశారు. వినాయక ప్రతిమను ప్రతిష్టించదలచినవారు ముందస్తుగా సంగారెడ్డి జిల్లా పోలీసులకు ఆన్లైన్ లింక్ ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ గారు సూచించారు. యస్.హెచ్.ఒ.లు ప్రతి మండపాన్ని ప్రత్యక్షంగా సందర్శించాలని, అక్కడ మండపాల వద్ద భద్రతపరమైన ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. వినాయక ప్రతిష్టాపనకై ఏర్పాటు చేసే మండప నిర్మాణం రోడ్లపై చేపట్టకుండా, జనజీవనానికి ఇబ్బంది లేకుండా ఉండాలన్నారు. భద్రత దృష్ట్యా ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్స్, డి.జె. లకు అనుమతించకూడన్నారు. ఎవరైన డి.జె. ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులపై, డి.జె యాజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు సూచించాలన్నారు. మండప ఏర్పాట్లకు సంభందించి ప్రతి ఒక్కరూ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా పోలీసు అనుమతి తీసుకునేలా చూడాలని, మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించేలా చూడాలని అన్నారు. నిమార్జనం రోజు చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండే విధంగా సంభందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. పాతనేరస్తులను, ముందస్తుగా బైండోవర్ చేయాలని, సమస్యలను సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండి కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడరాదు అన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా ద్వారా వచ్చే పుకార్లను నమ్మరాదని, ఫార్వార్డ్ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా, శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలన్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారికి సంగారెడ్డి జిల్లా పోలీసుల సూచనలు: సంగారెడ్డి జిల్లాలో వినాయక మండపాలను ఏర్పాటు చేయదలచిన ప్రతి ఒక్కరు తెలంగాణ పోలీసు అనే లింక్ ద్వారా పోలీసు వారికి ముందస్తు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లింకులో సూచించిన వివరాలు పొందుపరిచిన అనంతరం, పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుంది. వినాయక మండపం ఏర్పాటు చేయదలచిన ప్రదేశం వివరాలతో పాటు నిమజ్జనం చేసే ప్రదేశం, రోజు, సమయం మరియు దారి వంటి వివరాలను కుడా ఈ లింక్ ద్వారా నమోదు చేయవలిసి ఉంటుంది. బహిరంగ ప్రదేశాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే మండప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై మరియు కాలిబాటలపైన ప్రతిష్టించరాదు. మరియు ఎట్టి పరిస్థితులలోను జనజీవనానికి అంతరాయం కలిగించరాదు. గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాల పార్కింగ్ కొరకు తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకొనె విధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలి. గణేష్ మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరాకై విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి మరియు భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలన్నారు. మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదు. ఎవరైనా లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల వద్ద, ప్రార్థనా మందిరాల వద్ద పెద్ద శాబ్దాలతో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయరాదు. మరియు ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాక్యలు చేయడం, పాటలు పెట్టడం వంటివి చేయరాదు. గణేష్ మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలి. గణేష్ మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచరాదు, మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలి. మండపాల వద్ద వీడియో రికార్డింగ్ కోసం సి.సి.టివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద లక్కీ లాటరీ లేదా బలవంతపు చందాలు చేయకూడదు. గణేష్ మంటపం దగ్గర మత్తు పదార్థములు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గణేష్ మంటపం వద్ద ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములు వంటి అగ్ని నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలి. రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి వచ్చే పోలీస్ అధికారికి మంటప వలంటీర్లు సహకరించాలి. మట్టి వినాయక విగ్రహాలను పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మితిమీరిన విగ్రహ పరిమాణల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున విగ్రహ పరిమాణాలలో పరిమితులు పాంటించాలి. అత్యవసర సమయంలో, ఏదైనా సమాచారం ఉన్నా డయల్ 100 కు గాని, సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు19** కౌడిపల్లి మండల పరిధి తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద మంగళవారం కౌడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మంగళపర్తి సందీప్ ప్రియాంక దంపతుల కుమారుడు మంగళపర్తి గురువీర్ రుద్ర దేవరాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవి గురువీర్ రుద్ర దేవరాజ్ ను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సందీప్ కుటుంబ సభ్యులు మంగళపర్తి డాక్టర్ సత్యం శకుంతల ,శ్రీకాంత్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు చిలుముల దుర్గారెడ్డి, చిలుముల రాజిరెడ్డి ,పోలా నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ రాజునాయక్, కోనాపూర్ సంతోష్, బండ సాయ గౌడ్ నాయకులు అభిమానులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## చెట్లు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

-అందోల్-జోగిపేట 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**అందోలు, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి):** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఇంటి ఆవరణలో చెట్లు నాట్లడం ద్వారా మన వంతు పాత్ర పోషించాలని అందోల్-జోగిపేట 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. జోగిపేట పట్టణంలోని 17వ వార్డులో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు మంగళవారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ గడపగడపకు తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో పట్టణాలు పెరుగుతూ అడవులు అంతరించిపోతున్నాయని, పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మన ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మన ఇంటి ఆవరణలో కనీసం ఒకటి, రెండు మొక్కలను నాటుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం ద్వారా మానసిక ఆనందంతో పాటు స్వచ్ఛమైన గాలి, మంచి ఆరోగ్యం అలవడుతుందని అన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంలో పాలుపంచుకోవాలని, ఇంటి వద్ద స్థలం లేని వారు తమ పంట చేల వద్ద మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు వెంట వారి అనుచరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానవతా విలువలు పెంపొందించుకోవాలి

-ఇందిరా నగర్ ప్రాథమిక పాఠశాలలో మానవతా విలువలపై సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతులు

-సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ




**ఆందోలు, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి):** విద్యార్థులు మానవతా విలువలు పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ను వివరిస్తూ సత్యసాయి సేవా సమితి జోగిపేట వారి ఆధ్వర్యంలో మానవతా విలువల పై ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా 100 రోజుల ప్రణాళికలో భాగంగా జోగిపేట లోని విద్యా జ్యోతి ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల బృందానికి మానవతా విలువలపై అవగాహన పెంపొందించేందుకు మంగళవారం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. ఇతరుల పట్ల దయ, జాలి, కరుణ చూపడం, ప్రేమ, నిజాయితీ, నమ్మకం, గౌరవం సమాజంలోని మానవ సంబంధాలను బలోపేతం చేస్తాయని, సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయి మరియు వ్యక్తి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని ఉద్బోధించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంతోష్ కుమార్ ఉపాధ్యాయులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# సంచార విజ్ఞాన ప్రయోగశాల ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి .

నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి.
జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు.




**కల్హే ర్. 19. ఆగస్టు ట ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలో ని మొట్టమొదటి పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్‌లి విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం కోసం, ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు కూడా శాస్త్ర సాంకేతికతపై అవగాహన కల్పించడం విద్యార్థులచే హ్యాండ్ ఆన్ ఎక్స్పీరియన్స్ ఏదైనా విషయాన్ని చూస్తూ, చేయడం ద్వారా నేర్చుకోవడం (డూయింగ్ బై లెర్నింగ్) అయితే విద్యార్థులు ఎప్పటికీ మర్చిపోలేరు, లెర్నింగ్ అంత ఎఫెక్టివ్ గా ఉంటుంది. అలాగే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవడుతుంది. కళ్ళ ముందు జరిగే ప్రతీ చర్య/పని కీ సైంటిఫిక్ రీసన్ ఉంటుందనే అంచనా కి విద్యార్థులు రావడం, విద్యార్థి ఇట్టి విషయంలో ప్రత్యక్ష అనుభవం కలిగేలా చేయడం తదితర ఉద్దేశాలతో విద్యార్థుల చెంతకే నడిచే జరిగింది. అందులో భాగంగా సబ్ కలెక్టర్ ఉమా హారతి. నారాయణఖేడ్ శాసనసభ్యులు శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డిలి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మొట్టమొదటి పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావడం హర్షించదగ్గ విషయం. కావున జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు మీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకునే విధంగా చూడగలరు. జిల్లా విద్యాశాఖ అధికారి ఈరోజు మినీ సైన్స్ మ్యూజియం నారాయణఖేడ్ సందర్శించడం జరిగింది దీనిని నారంకేట్ డివిజన్లో ఉన్న అందరు విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా చూడగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పి.సిద్ధారెడ్డి, మండల విద్యాధికారులు మన్మధ కిషోర్ ,విశ్వనాథ్ , రిసోర్స్ పర్సన్ కొత్త మురళి ,వెంకటేశం వినయ్ కుమార్, మల్లికార్జున్, అక్బర్, సాయి చరణ్ గౌడ్ పాల్గొన్నారు.

# సంచార విజ్ఞాన ప్రయోగశాల (మొబైల్ సైన్స్ ల్యాబ్) ప్రతి విద్యార్థికి ఉన్నత శిఖరాలకు తీసుకోవడమే ముఖ్య ఉద్దేశం.



సంగారెడ్డి జిల్లా విద్య అధికారి ఎస్ వెంకటేశ్వర్లు
నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొట్టమొదటి సైన్స్ ల్యాబ్ ఏర్పాటు

**కల్హే ర్/ నారాయణఖేడ్ 19 ఆగస్టు ప్రజా జ్యోతి** విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం ప్రయోగాలు ఎంతగానో దోహదపడతాయి అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా యందు సంచార విజ్ఞాన ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతి విద్యార్థి ఏదైనా అంశాన్ని చూస్తూ, చేస్తూ నేర్చుకున్నచో ఎక్కువ రోజులు గుర్తుండే అవకాశం ఉంది .అదేవిధంగా తను నేర్చుకున్న ప్రతి అంశాన్ని నిజ జీవితానికి అనుసంధానం చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించడం, ప్రభుత్వ పాఠశాలలను ఇంకా బలోపేతం చేయడం ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇది సంగారెడ్డి జిల్లాలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఒక్కొక్క పాఠశాలకు వెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉంటూ విషయ నిపుణులతో విద్యార్థులు తో హ్యాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ (హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్) కలిగిస్తూ, వారి పరిసరాల్లో ఉన్న వస్తువులతో వీలైనన్నీ ప్రయోగాలను చేయించడమే ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ యొక్క ఉద్దేశం. జిల్లాలోని మారుమూల పాఠశాలల్లో అన్ని రకాల సైన్స్ పరికరాలు అన్ని పాఠశాలలో లభ్యం కాకపోవచ్చు కావున విద్యార్థులు పరిశోధన చేయడానికి అనువుగా ఉండడానికి వీలుగా మొబైల్ సైన్స్ ల్యాబ్ అన్ని పాఠశాలలకు వెళు తూ, అందరు విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించడానికి పరిశీలన, ప్రయోగాలు చేయడానికి అనుగుణంగా మొబైల్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని వెనుకబడిన మారుమూల ప్రాంతాల విద్యార్థులకు కూడా ప్రయోజనం కలుగుతున్నది. సంచార ల్యాబ్ ద్వారా జిల్లాలోని 239 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు, 55,000 మంది విద్యార్థులకు మరియు సుమారు 2500 ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ నందు సుమారుగా 260 ప్రయోగాలను చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. దీనిలో భౌతిక శాస్త్రం(50), రసాయన శాస్త్రం(30), జీవశాస్త్రం (70),గణితశాస్త్రం(60), మరియు సాంఘిక శాస్త్రానికి(50) సంబంధించిన వాటితోపాటు వినోదంతో పాటు విజ్ఞానాన్ని నేర్చుకునే విధంగా ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ ను రూపొందించడం జరిగింది. మా జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలో " సంచార విజ్ఞాన ప్రయోగశాల " కార్యక్రమాన్ని ప్రారంభించిన పట్లోళ్ల సంజీవరెడ్డి , కార్యక్రమాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి గారు, ఎస్. వెంకటేశ్వర్లు డి ఈ ఓ సంగారెడ్డి., జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి గారు, మండల విద్యాశాఖ అధికారి విశ్వనాథ్ , జిహెచ్ఎం మన్మధ కిషోర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వరి పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్



**అల్లాదుర్గం ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలం మహమ్మదపూర్ గ్రామ పరిధిలో వరి మరియు ప్రత్తి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు చేసారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ప్రత్తి చేనులో మురుగు నీరు ఆగితే చిన్న చిన్న కాలువల ద్వారా బయటకు తీసివేయాలి. వేరు కుళ్ళు తెగుళ్ల నివారణ చర్యలు నీరు ఆగిన చోట ఆక్సిజన్ అందక శిలీంధ్ర ఉధృతి పెరిగి ప్రత్తి మొక్కలు (వేరు కుళ్ళు తెగుళ్ళు) పారా విల్ట్ కి గురి కావడం జరుగుతుంది, దీని నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిసేలా పోయాలి లేదా మెటలక్సిల్ -2 గ్రాములు లేదా కార్బండజిమ్ 1 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పోషక యాజమాన్యం అలాగే ప్రత్తి పంటలో స్థూల మరియు సూక్ష్మ పోషక లోపాలు కూడా కనిపిస్తాయి, దీని నివారణకు 19:19:19 లేదా 13. :0:45 ( మల్టీ – అనే ఎరువు ను 5–10 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం వ్యవదిలో 2 సార్లు పిచికారీ చెయ్యాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అమృత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇండ్లను ను పరిశీలించిన తహసిల్దార్

బాల లక్ష్మి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు19** వెల్దుర్తి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని చర్లపల్లి తండాలో రెండు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని స్థానికులు అధికారులను కోరారు. నష్టపోయిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దౌలాపూర్ లో డ్రై డే



**జగదేవపూర్: ఆగష్టు 19 (ప్రజాజ్యోతి)** జగదేవపూర్ పిహెచ్ సి వైద్యాధికారి సత్యప్రకాష్ అదేశాల మేరకు దౌలాపూర్ గ్రామంలో డ్రై డే నిర్వహించడం జరిగింది. బ్రీడింగ్ సోర్స్ లను ,లార్వాలను గుర్తించి యింటివారి కి , ప్రజలకు వాటి వల్ల కలిగే నష్టాలను వివరించి వాటిని తొలగింప చేయడం జరిగింది. వర్షం కారణంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్ వేయించడం జరిగింది వర్షకాలంలో వచ్చే విషజ్వరాల పట్ల అంటువ్యాధుల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని వివరించారు. అలాగె టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో బాగంగా టిబి లక్షణాల గురించి వివరించి ఓల్డ్ టిబి వ్యాధిగ్రస్తులు , బీపీ ,షుగర్ ,ఓల్డ్ కోవిడ్ పాజిటివ్ వాళ్ళను గుర్తించి టిబి స్క్రీనింగ్ చెయటం జరిగింది . ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జితెందర్ రెడ్డి ,పంచాయతి కార్యదర్శి సతీష్ ,ఏ ఎన్ ఎం స్వప్న ,ఆశా కార్యకర్త పద్మావతి , గ్రామ పంచాయతి సఫాయి కార్మికులు పాల్గోన్నారు.

# భారీ వర్షాలతో తెగిన రోడ్లకు యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపడతాం,,

అప్రమత్తతే సంపూర్ణ రక్షణ
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 19:**భారీ వర్షాలు వరదల కారణంగా కోతకు గురి అయిన నీటి కాలువ యుద్ధ ప్రాతి పతికిన తాత్కాలి మరమ్మత్తులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి చౌరస్తా నుండి వెల్దుర్తికి వెళ్లే దారిలో వర్షాల వల్ల రోడ్డు డ్యామేజ్ అయిన దానిని ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించిన కలెక్టర్, అనంతరం గుండ్లపల్లి పొలాల్లోకి నీటి కాల్వ తెగిపోయిన దాన్ని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్ చారి,ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ, అధికారులను క్షేత్రస్థాయిలో ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో పటిష్ట చర్యలు చేపట్టమన్నారు. అప్రమత్తతే సంపూర్ణ రక్ష అనే నినాదంతో ప్రజలందరూ అధికారులకు సహకరించాలన్నారు. పొంగుతున్న వాగులు చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదాల గురి కావద్దని సూచించారు.అత్యవసరమైతే తప్ప బయటికి తిరగవద్దని సూచించారు. గండ్లపల్లి పొలాల్లో నీటి కాలువ గండిని పరిశీలిస్తూ తాత్కాలిక మరమ్మతులపై దృష్టి పెట్టామని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతుల పొలాలకు వరద నీటి వలన ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు,ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శాస్త్రీయ పద్ధతి..యాజమాన్య పోషణ

- గొర్రెల పెంపకం సంరక్షణ
- జగదేవపూర్ పశువైద్యాధికారి శ్వేత



**జగదేవపూర్: ఆగస్టు 19(ప్రజాజ్యోతి)** గొర్రెల పెంపకం లాభాదాయకంగా ఉండాలంటే పిల్లలు పుట్టిన వెంటనే శాస్త్రీయ పద్ధతులు యాజమాన్య పోషణ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలి. సమగ్ర విధానాలతో శివాలయం కాపాడుకోవచ్చని జగదేవపూర్ పశువైద్యాధికారి డాక్టర్ శ్వేత గొర్రెల కాపరులకు సూచించారు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు. .గొర్రె పిల్ల పుట్టిన వెంటనే ముక్కు నోరు మీద ఉండే పోరా తొలగించి పొడి గుడ్డతో తుడవాలి. బొడ్డు దానంతట అది విడిపోకపోతే రెండు అంగుళాలు కత్తిరించి అయోడిన్ తో శుభ్రపరచాలి. పుట్టిన గంటసేపు ముర్రుపాలు తాగించాలి. ముర్రుపాలలో ఏ.డి. ఈ విటమిన్ లు వ్యాధి నిరోధక శక్తినిచ్చే యాంటీ బాడీ లు అధికంగా ఉంటాయి. పిల్లలను పొడిగా ఉంచి వెలుతురు గాలి బాగా ప్రసరించే ప్రాంతాల్లో కట్టివేయాలి గొర్రె పిల్లలను చలి నుండి కాపాడాలి. పాటించాల్సిన పద్ధతులు.. పాలు మరిచే వరకు దాదాపు మూడు నెలలు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పిల్లలను తల్లితోపాటు మందకు పంపకుండా కొట్టంలోనే ఉంచి పెంచాలి. తల్లితోపాటు పంపితే శక్తి వృధా అయ్యి పెరుగుదల తగ్గుతుంది. ఇంటిదగ్గర పెట్టిన పిల్లలను గాలి వెలుతురు బాగా ఉండే కొట్టంలో తడకలు కట్టి అందులో వదలాలి. వరిగడ్డి పక్కలో వేస్తే వెచ్చగా ఉండి పిల్లలు మట్టి తినకుండా చూడవచ్చు. గొర్రె పిల్లల పోషణ…గొర్రె పిల్లల్లో పెరుగుదల మొదటి మూడు నెలల్లో ఎక్కువ ఉంటుంది. ఇలా అధిక పెరుగుదలన్న గొర్రె పిల్లలే ముందు ఆరోగ్యంగా ఉండి ఎక్కువ బరువుతోగి లాభాలు చేకూరుస్తాయి. పాలు మరిచే వయసు వరకు తల్లిపాలకు అదనంగా పోశనివ్వాలి. చిన్న గొర్రెలను నినాదంగా ఆకు తింటూ అవి జీనించుకోవడానికి అలవాటు పడతాయి. ఆరోగ్య పరిరక్షణ.. తల్లి గొర్రెలను మేతకు పంపిన తర్వాత వేపాకు లేదా దానవేసి అన్ని పిల్లల ఆరోగ్యంగా ఉన్నది లేనిది చూడాలి. మూడు నెలల వయసు దాటిన తర్వాత మొదటిసారి నట్టల నివారణము మందు తాపాలి. ఇది ఉపరితిత్తుల్లోకి పోకుండా జాగ్రత్త తాపాలి. దీని ద్వారా పది పదిహేను రోజుల వ్యాధిలో చిటుకు వ్యాధి టీకా మందు ఇవ్వాలి. మరో పది పదిహేను రోజులకు రెండో డోస్ టీకా ఇవ్వాల్సి ఉంటుంది.

# రైతులకు లింగార్షక బుట్టల పంపిణీ



**జగదేవపూర్: ఆగస్టు 19(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం, చాట్లపల్లి రైతు వేదిక వద్ద లూయిస్ డ్రిఫస్ కంపనీ ఎల్ డిసి జాగృతి ఆధ్వర్యంలో, మారి సంస్థ సహకారంతో రాజపేట, బచ్చన్నపేట, జగదేవపూర్, మర్కుక్, కుకునూరుపల్లి మండలాల్లోని 47 గ్రామాలకు చెందిన బెటర్ కాటన్ ప్రాజెక్ట్ రైతుల కోసం పత్తి సాగుపై అవగాహన సదస్సును మంగళవారం చాట్లపల్లి రైతువేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వసంతరావు, మారి సంస్థ సిద్దిపేట క్లస్టర్ ఇంచార్జీ రాజు, ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ రాజేందర్ మాట్లాడుతూ పత్తి పంటలో గులాబీ రంగు పురుగుల నివారణకు లింగార్షక బుట్టలు అత్యంత ఉపయోగకరమని తెలిపారు. ఈ బుట్టలు పంట నష్టం శాతాన్ని గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, రైతులు వీటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు. అనంతరం, 150 మంది రైతులకు ఉచితంగా లింగార్షక బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్లు దుబ్బాసి రమేష్, మల్లం వెంకటేశ్, తప్పెట్ల కర్ణాకర్, రాచకొండ బాలకృష్ణ, రొయ్యల మౌనిక, పోసాన్‌పల్లి రమాదేవి, నిమ్మల రాజు, కొల్లూరి రమేష్, పండుగ వెంకటేష్, ఏఈఓ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న చెరువులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్.





**అల్లాదుర్గం ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గండి పడిన చెరువుకుంటలను, రోడ్లను మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్ మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని బట్టి కుంట చెరువు కు గండిపడి చెరువు నీరు మొత్తం ఖాళీ అవడంతో ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. దీని పరివాహక ప్రాంత రైతులకు జరిగిన పంట నష్టాన్ని అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న రోడ్లను బాగు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే మండల పరిధిలోని చిల్వర్ పెద్ద చెరువు దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి వీటికి సంబంధించి ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. వెంటనే మరమత్తు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ, రవి కిషోర్, డిప్యూటీ ఈఈ సుబ్బలక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్, తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## రాయరావు చెరువును సందర్శించిన డీఎస్పీ

నరేందర్ గౌడ్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాయరావు చెరువును మంగళవారం తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సై లింగంతో కలిసి సందర్శించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా చెరువు యొక్క నీటిమట్టం, ఓవర్ ఫ్లో వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. నీటిమట్టం పెరిగి ప్రవహించడంతో ప్రజల ఎవరు ఇటువైపు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

హల్ది ప్రాజెక్టును సందర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
గంగమ్మకు ప్రత్యేక పూజలు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 19** ఉమ్మడి మండలాలు వెల్దుర్తి, మాసాయిపేట్ మండల పరిధిలోని హల్దీ ప్రాజెక్టును మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సందర్శించారు. ప్రాజెక్టు వరద ఉధృతిపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తరువాత హల్ది ప్రాజెక్టులో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం ఆషాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

- ఫిక్సిడ్ వేతనం రూ.18 వేలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్.
- రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి.
- ఆశా కార్యకర్తలు యూనియన్ జిల్లా కార్యదర్శి బి. ప్రవీణ.



**తొగుట ఆగస్టు19( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వం ఆషాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పీహెచ్సీ ముందు ధర్నా చేశారు అనంతరం వైద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాకపోవడంతో ఆశా వర్కర్లము అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18 వేలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేస్తామనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు పోస్టుల్లో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్సీ, పిఎన్సీ తదితర టార్గెట్లను వెంటనే రద్దు చేయాలనీ, గత 3 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ఆశాలకు పారితోషికం లేని పనులు చేయించకూడదనీ తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, లేనియెడల రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు డీ. లక్ష్మి, క్రిష్ణ వేణి, సౌందర్య, రూప, జ్యోతి, స్వరూప, నవీన, కే.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**జగదేవపూర్: ఆగష్టు 19(ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టర్, సిద్దిపేట వారి ప్రత్యేక ఆదేశాలనుసారం జగదేవపూర్ మండలంలోని ఎరువుల దుకాణాలను రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జగదేవపూర్ తహసిల్దార్ శ్రీమతి నిర్మల మరియు మండల వ్యవసాయ అధికారి వసంతరావు లు మాట్లాడుతూ జగదేవపూర్ మండలంలో నేటి వరకు 800 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని ఇంకా 55 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సన్న చిన్నకారు రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. రైతులు అవసరం ఉన్నంతవరకే యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు యూరియాకు ప్రత్యామ్నాయం గా నానో యూరియాను వాడినట్లయితే తక్కువ ఖర్చుతో పాటు కాలుష్యాన్ని కూడా నివారించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణదారుల స్టాక్ రిజిస్టర్లను మరియు గోడౌన్లను తనిఖీ చేసి ఈ పోస్ మిషన్ స్టాకు తో భౌతిక నిల్వలను సరిపోల్చి చూశారు. ఎవరైనా డీలర్లు గరిష్ట చిల్లర ధర కన్నా ఎక్కువకు యూరియా అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రావణ సోమవారం చివరి వారం సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు

కత్తి కార్తిక గౌడ్





**రాయపోల్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి** దౌల్తాబాద్ మండలంలోని సూరంపల్లి గ్రామంలో శ్రావణ సోమవారం చివరి వారం సందర్భంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కత్తి కార్తిక గౌడ్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సోమన్నగారి లక్ష్మయ్య, వాసుదేవా రెడ్డి, నరేందర్ రెడ్డి, తాటి నాగులు, తాటి సత్తయ్య, ధనుజయ రావు, అయ్యగారు కృష్ణమూర్తి, శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ప్రొఫెషనల్ ఎక్సైజ్ టీం దాడి 100కు పైగా గంజాయి మొక్కలు స్వాధీనం కేసు నమోదు నిందితుల అరెస్టు.



**కల్హే ర్./ నారాయణఖేడ్ ఆగస్టు 19ట ప్రజాజ్యోతిః** పత్రికా ప్రకటన తెలియజేస్తూ హరి కిషన్ , డీసీ, మెదక్ మన్నేమ్మ , ఐ/సి డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, సంగారెడ్డి టీమ్, శ్యామా నాయక్ తండా లో, నాగలిగిద్ద లో జాదవ్ పీరు నాయక్ / రూపుల నాయక్ స్వంత వావ్యసాయ భూమి లో అంతర్పంటా గా గంజాయి మొక్కలా ను సాగు చేస్తున్నాడనే నమ్మకమైన సమాచారంతో తనకి నిర్వహైంచగా, పీరు నాయక్ తన వావ్యసాయ భూమి లో పత్తి పంట లో అంతర్ పంటగా గంజాయి మొక్క లను సాగూచేస్తున్నాడు. గంజాయి మొక్క లను (105) గా ఉన్నాయి.అధికారుకు వారి సిబ్బంది సహాయం వాటిని తొలగించడం జరిగింది.ఎక్సైజ్ స్టేషన్ నారాయణఖేడ్ తరలించారు. దాడులలో పాల్గొన్న సిబ్బంది సీఐ శంకర్ మరియు ఎస్సైలు హనుమంతు, అనుదీప్ మరియు సిబంది అరుణ జ్యోతి, పందరి, రాజేష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్?డీ డాక్టరేట్ పట్టా అందుకున్న సైదాపూర్ కిషోర్




కొండాపూర్ ప్రజా జ్యోతి కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామనికి చెందిన మంగళారం కిషోర్ ప్రఖ్యాత గాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్?డీ డాక్టరేట్ ?పట్టా అందుకున్నారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ లో 2024 లో డాక్టరేట్ ను ప్రకటించింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ 84వ వార్షికోత్సవం సందర్భంగా ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన కాన్వకేషన్? దే కార్యక్రమంలో ఓయూ చాన్స్?లర్?, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ్, ఓయూ వైస్ చాన్స్?లర్? కుమార్ మొగులం చేతుల మీదుగా కిషోర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి నన్ను చదువుకోడానికి మా తండ్రి, నా అన్నల ప్రోత్సహిస్తూ వచ్చారు. వాళ్ల ప్రోత్సాహం వల్ల ఈరోజు నేను పి హెచ్ డి కంప్లీట్ చేసి డాక్టర్ రేట్ పొందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా యొక్క ఎదుగుదలకు సహకరించిన అందరికీ రుణపడి ఉంటానని అన్నారు. గ్రామస్తులు డాక్టర్ కిషోర్ ను అభినందించారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



**రాయపోల్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులు, చెక్ డ్యామ్ లు మత్తళ్లు దుంకుతున్నాయి.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని,రోడ్ల పై నీళు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలకు పాత గోడలు, రోడ్డు తెగిపోతే అధికారుల ద్రుష్టికి తీసుకెళ్లాలి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజలు సాధ్యమైనంతవరకు బయటకు వెళ్లకుండా ఉండటమే శ్రేయస్కారం. చెరువులు, వాగులు ఉప్పొంగుతున్నాయని వరద ప్రవాహాన్ని చూసేందుకు ప్రయత్నించరాదు. వర్షం పడుతున్నప్పుడు చెట్లకింద ఉండరాదు. వర్షంలో తడవడం చిన్నపిల్లలు వర్షంలో ఆడకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు, వైర్లు,మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. తడిసిన విద్యుత్ స్తంభాల సపోర్ట్ వైర్, విద్యుత్ ఉపకరణాలను తాకరాదు. బట్టలు ఆరేసుకునే తీగకు విద్యుత్ తీగకు వైర్లు కలపరాదు. తెగిపడిన, వేలాడుతున్న విద్యుత్ తీగలను తాకరాదన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద శబ్దం వచ్చిన విద్యుత్ మరమ్మతులు ఉన్న సంబంధిత శాఖ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. చెరువులు, కుంటలు, వాగులు వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగడానికి అత్యుత్సాహం చూపి ప్రమాదాల బారినపడవద్దన్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడే కంటే అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో రోడ్లు చిత్తడి చిత్తడిగా మారాయి

**రాయపోల్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో రాష్ట్ర వ్యాప్తంగా కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ ప్రభుత్వానికి అధికారులకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులపై హెచ్చరికలు జారీ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మండలాలలో గ్రామాలలో అధికారులను అప్రమత్తం చేస్తూ వర్షాలు, వరదల పై అప్రమత్తంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు, వాగులు నిండి తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని అలాగే లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేరితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే గ్రామాలలో పాతబడ్డ శిథిలావస్థకు చేరిన ఇండ్లు గోడలు కూలిపోయే ప్రమాదం ఉంటుందని ముందు జాగ్రత్తగా ప్రజలను అప్రమత్తం చేసి తాత్కాలికంగా నివాసాలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇది ఇలా ఉండగా రాయపోల్ మండల కేంద్రంలో మాత్రం చిన్నపాటి వర్షాలకు వరద నీరు రోడ్లపైకి చేరడంతో రోడ్లు మొత్తం జలమాయమై ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల పాలనలో గ్రామాలలో సమస్యలు ఎక్కడికక్కడ పేరకపోతున్నాయి. చెత్త ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ కూడా చేయకపోవడం పిచ్చి గడ్డి మొక్కలు మొలసి చెత్తాచెదారం ఎక్కడికక్కడ వేరుకపోతుంది.



దోమలు ఈగల వ్యాప్తి ఎక్కువ అవుతుంది. వాటి నివారణకు దోమల మందు కూడా పిచికారు చేసేవారు లేరు. కనీసం మురికి కాలువలు కూడా శుభ్రం చేయకపోవడంతో చిన్నపాటి చిరుజల్లులు కురిసిన మురికికాలువల నిండిపోయి రోడ్లపైకి వరద నీరు చేరుతుంది. రోడ్లు మొత్తం జలమయమయి ప్రజలకు నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎప్పుడో ఒకసారి మురికి కాలువలు శుభ్రం చేసిన చెత్తాచెదారాన్ని అక్కడ నుంచి తరలించకపోవడంతో మళ్లీ కాలువలలో పడి లాగే మురికి కాలువలు నిండిపోతున్నాయి. వెంటనే మురికి కాలువలు శుభ్రం చేసి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మున్సిపాలిటీకి పద్మశాలి పొదుపు సంఘం డెడ్ బాడీ ఫ్రీజర్ బహుకరణ

**హుస్నాబాద్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పద్మశాలి బంధుమిత్ర పొదుపు సంఘం ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువ గల డెడ్ బాడీ ఫ్రీజర్ ను మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కు బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ పొదుపు చేయగా మిగిలిన డబ్బులను విందులు, విహారయాత్రల పేరుతో వృధా చేయకుండా హుస్నాబాద్ పట్టణం ప్రజలకు అంత్యక్రియల సమయంలో ఉపయోగ పడేలా డెడ్ బాడీ ఫ్రీజర్ ను అందజేయడం అభినందనీయమని పొదుపు సంఘ సభ్యులను కొనియాడారు. అనంతరం కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ఫ్రీజర్ అవసరం ఉన్న వారు తమను సంప్రదించాలన్నారు. ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం గౌరవ అధ్యక్షులు కోమటి సత్యనారాయణ, అధ్యక్షులు చిప్ప ప్రభాకర్,




మండల అధ్యక్షులు బూర్ల రాజయ్య, కార్యదర్శి కొండ సతీష్, కోశాధికారి వెల్దండి లక్ష్మిపతి, ఉప అధ్యక్షులు దూడం నాగభూషణం, చింతకింది శ్రీనివాస్, కొత్తకొండ స్వామి, పంతం కన్యాకుమారి, చిప్ప రాజేశం, బొడ్డు రాజేశం, వెల్దండి భాస్కర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే చోటు ఒకే ఓటుతో, ఓటు చౌర్యానికి అడ్డుకట్ట

దోనె వెంకటేశ్వర రావు టీపీసీసీ సోషల్ మీడియా కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 19** రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా “ఓటు చోరీ పోరు”కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, కరీంనగర్ జిల్లా టీపీసీసీ సోషల్ మీడియా సైతం మద్దతుగా నిలుస్తునట్టు జిల్లా కో ఆర్డినేటర్ దోనె వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికంగా నివాసం ఉన్న వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించాలని, వలస వెళ్లినవారు, వలస వచ్చిన వారు, కార్మికుల ఓట్లపై సమగ్ర విచారణ జరిపి ఏదో ఒక చోట మాత్రమే ఓటు హక్కు కల్పించాలని, అలాంటి వారి ఓట్లను ఐదు సంవత్సరాల వరకు బదిలీ చేయకుండా ఉండాలని అన్నారు. వలస కార్మికులు, పరిశ్రమల కార్మికులను స్థానిక ఓటర్లు గా నమోదు చేయడం, గ్రామాలలో నివసించే వారు ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లి రెండు చోట్ల ఓట్లను కలిగి ఉండడం వల్ల, ఎన్నికల సమయంలో అలాంటి వారిని ప్రలోబాలకు గురి చేసి ఓట్లను పొందడం జరుగుతుందని, దీనివల్ల స్థానికంగా పుట్టి, పెరిగి గ్రామ సమస్యలపై అవగాహన ఉన్న వారి గెలుపు అసాధ్యం అవుతుందని, ఓట్ల చోరికి అడ్డుకట్ట వేసినపుడే ప్రజలకు నిజాయితీగా సేవచేసే ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుందని దోనె వెంకటేశ్వర్ రావు అభిప్రాయ పడ్డారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి సమావేశం




**హుస్నాబాద్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి దృష్ట్యా మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాస రావు, కరినగర్ విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్ హాజరయ్యారు. పాఠశాల అభివృద్ధి కోసం పలు అంశాలపై చర్చించారు. సంఖ్య పెంపుదల, అభివృద్ధి కోసం ప్రయత్నించాలని, ఇప్పటి నుండే ప్రచారాన్ని ప్రారంభించాలని, ఆర్థిక వనరుల అభివృద్ధి కోసం పాటుపడాలని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో ప్రబంధకారిణి అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్, పాఠశాల ఉపాధ్యక్షులు నాగిళ్ళకృష్ణమూర్తి, కార్యదర్శి బబ్బుల రవీందర్, సహ కార్యదర్శి పోల్సాని బాపురావు, కోశాధికారి బొమ్మగాని సతీష్, సభ్యులు దూడం నాగభూషణం, సమితి సభ్యులు దొడ్డి శ్రీనివాస్, గంగం రాంరెడ్డి, చిట్టి దేవేందర్ రెడ్డి, ప్రధానాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ప్రాంత గద్దర్ మల్లేశం

జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి



**హుస్నాబాద్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** పెత్తందార్ల అరాచకం కొనసాగుతున్న రోజుల్లో హుస్నాబాద్ ప్రాంతంలో పాటలతో అన్యాయాన్ని ఎదిరించిన మన ప్రాంత గద్దర్ అని ఆయన పోరాట పటిమ గొప్పదని జిల్లా గ్రంథాలయాల చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కామ్రేడ్ గూడూరి (మేర) మల్లేశం 29వ వర్ధంతిని పురస్కరించుకుని జనజాగృతి కళాసమితి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేర మల్లేశం ఆ రోజుల్లో ఆశువుగా పాటలు పాడుతూ గ్రామీణ ప్రజలను చైతన్యవంతులను చేశాడని అన్నారు. ప్రజలకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాడని తెలిపారు. రైతు నడిపాడు అని అన్నారు. గరుడుగట్టిన పెత్తందారులను గడగడలాడించిన పోరాట యోధుడని కొనియాడారు. ఆయన ధైర్య సాహసాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ మల్లేశం నిస్వార్ధంగా పోరాటం చేశారని ఆదర్శవంతంగా జీవించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కొయ్యడ కొమురయ్య, మేర మల్లేశం కూతురు గూడూరు అమరావతి, సామాజిక విశ్లేషకులు వడ్డేపల్లి మల్లేశం, ప్రజాకవి గడిపే బాలన్న, అంబేద్కరిస్ట్ జేరిపోతుల ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొలుగూరి అశోక్, బోయిని రాజశేఖర్, కవి కళ్లెం లక్ష్మణ్, నాయకులు రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియాకోసం అరిగోస

యూరియా కోసం రైతులకు తప్పని కష్టాలు వర్షంలోనూ రైతుల ధర్నా



**రాయపోల్, ఆగస్టు 19 ప్రజా జ్యోతి:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలో రైతులకు యూరియా పంపిణీ చేయడంలో వ్యవసాయ అధికారులు విఫలమయ్యారని రైతులు ఆగ్రహించారు. యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేస్తూ దౌల్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం శివాజీ చౌరస్తా వద్ద వివిధ గ్రామాలకు చెందిన రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వ్యవసాయ అధికారి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారుయూరియాను అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని రైతులు మండిపడ్డారు. వర్షాలు కురుస్తున్న సమయంలో యూరియా తగినంత రైతులకు అందించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. మనిషికి రెండు బస్తాల యూరియాను అందించి చేతులు దులుపుకోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు రెండు బస్తాల యూరియా కోసం షాపుల వద్ద క్యూలైన్ కట్టి పనులు వదులుకొని యూరియా కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఫిర్యాదు చేసినా పట్టింపు లేదు మండలానికి యూరియా ఎంత వస్తుంది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులకు ఒకసారి మండలానికి యూరియా వస్తే ప్రైవేటు దుకాణదారులు 300 నుండి 350 రూపాయల వరకు అమ్ముతున్నప్పటికీ పలుమార్లు ఫిర్యాదు చేసినా వ్యవసాయ అధికారి పట్టించుకోవడం లేదన్నారు. వచ్చిన యూరియా అందరికి సమానంగా ఇవ్వాల్సింది పోయి ఫర్టిలైజర్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవరిస్తూ యూరియా అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు.ప్రైవేట్ ఫర్టిలైజర్ షాప్‌లో అధిక ధరలకు యూరియాను అందిస్తున్నారని, దీనిని అరికట్టడంలో స్థానిక వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల రైతులు వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం చెందారు. రైతుకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.యూరియా కోసం రైతులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ అక్కడికి వెళ్లి రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. రైతులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి గమనించిన పోలీసులు అక్కడకు చేరుకొని వ్యవసాయాధికారులతో మాట్లాడి రైతులకు సముదాయించి యూరియా అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# మహిళ ఆత్మహత్య యత్నం.. కాపాడిన కానిస్టేబుల్ స్వామి



చేర్యాల ఆగస్టు19(ప్రజాజ్యోతి):కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెందిన మహిళ చేర్యాల పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా..గమనించిన పోలీస్ సిబ్బంది ఆమె ప్రాణాలు కాపాడిన సంఘటన చేర్యాల పట్టణకేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే భార్యాభర్తల గొడవలనేపద్యంలో పాక రాణి(24) అనే వివాహిత చేర్యాల పెద్ద చెరువులో దూకి చనిపోవడానికి ప్రయత్నించింది.రోజు వారి దినచర్యలో భాగంగా చెరువు కట్టపై వాకింగ్ వెళ్తున్న క్రమంలోగమనించిన చేర్యాల పోలీస్ సిబ్బంది స్వామి చెరువులోకి దూకి ప్రాణాలకు తెగించి రక్షించాడు.రాణిని కాపాడిన కానిస్టేబుల్ స్వామిని స్థానికులు అభినందించారు.

## బెజ్జంకి మండల గౌడ సంఘం అధ్యక్షులుగా ఎవరిని ఎన్నుకోలేదు

బొనగం రమేష్ గౌడ్ మండల గౌడ సంఘం నాయకులు



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 19** మండలంలో కొంతమంది గౌడ సంఘం అధ్యక్షుడినని చెప్పుకుంటూ చలామణి అవుతున్నారని, ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని, వాస్తవానికి అధ్యక్షుని పదవికాలం గతంలోనే ముగిసి, నాలుగు సంవత్సరాలు గడిచిందని మండల గౌడ సంఘం నాయకులు బొనగం రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతానికి మండల అధ్యక్షులుగా ఎవరూ లేరని, గతంలోనే ఎన్నిక నిర్వహించాలనుకున్న సమయంలో కరోనా లాక్ డౌన్ ప్రభావం వల్ల ఎన్నిక నిలిచిపోయిందని, పాత కార్యవర్గం గడువు ఎప్పుడో ముగిసిపోయిందన్నారు. మండల అధ్యక్షుని నియామకం త్వరలో అన్ని గ్రామాల గౌడ కుల బాంధవులకు సమాచారం అందించి ఎన్నుకోవడం జరుగుతుందని రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పీహెచ్‌డీ పట్టా అందుకున్న డా. వేల్పుల శంకర్

-ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా పట్టా




**కోహెడ, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో సిద్దిపేట జిల్లా కోహెడ మండలానికి చెందిన డా. వేల్పుల శంకర్ పీహెచ్డీ పట్టా అందుకున్నారు. ఇస్రో ఛైర్మన్ డా. వి. నారాయణన్, ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం సమక్షంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పట్టా ప్రదానం చేశారు.డా. శంకర్, ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ విభాగంలో "తెలంగాణ నవల సాహిత్యంలో మహిళల జీవన చిత్రణ" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు.కోహెడలోని నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆయన, స్థానిక పాఠశాలలో ప్రాథమిక విద్య, హుస్నాబాద్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్, సిద్దిపేటలో బీఏం ఆర్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం తెలుగు పండిత్, పీజీ పూర్తిచేసి పరిశోధనలో నిమగ్నమయ్యారు.డా. శంకర్ విద్యార్థి దశలో ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ లలో చురుకుగా పనిచేశారు. మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా సేవలందించారు. హైదరాబాదులో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన, కరోనా సమయంలో పాఠశాలలు మూతపడినప్పుడు కోహెడలో శాంభవి వాచ్ సెంటర్ నడిపారు. కరోనా సమయంలో స్వయంగా ఖర్చు చేసి 27 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి ఏటా అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు. డా. శంకర్ పీహెచ్డీ పట్టా పొందడంపై కోహెడ మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.